ప్రజాశక్తి
గురువారం 20 మార్చి 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

భూ అక్రమాలపై
సమగ్ర విచారణ

- త్వరితగతిన నిందితుల అరెస్టు
- పోలీస్ అధికారులకు ఎస్పి దామోదర్ ఆదేశం

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలు, భూ అక్రమ కేసులలో సమగ్ర విచారణ జరిపి.. త్వరిత గతిన నిందితులను అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు, ▶ 2లో

దెబ్బతిన్న మొక్కజొన్న పంటను నేతలకు చూపిస్తున్న రైతులు

నకిలీ విత్తనాలతో నష్టపోయాం..

మొక్కజొన్న రైతుల ఆవేదన 5లో

జిల్లాకు ఏం సాధించారు.?

- నేటితో ముగియనున్న అసెంబ్లీ
- బడ్జెట్‌లో నిధులు రాబట్టడంలో వైఫల్యం
- సభకు దూరమై ప్రతిపక్షమూ ప్రేక్షకపాత్ర

జిల్లా ఎమ్మెల్యేలతో విజయవాడలో భేటీ అయిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపై అందరి ఆశలూ గల్లంతయ్యాయి. జిల్లాకు నిధులు రాబట్టడంలో పాలకపక్షం వైఫల్యం చెందిందనే చర్చ సాగుతోంది. ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం కూడా సభకు దూరమై ప్రేక్షకపాత్రకు పరిమితమైందన్న విమర్శలూ ఉన్నాయి. గత నెలాఖరు నుంచి సాగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జిల్లాకు ఏం దక్కింది? ఏమైనా సాధించారా? జిల్లాకు ఒనగూరిందేమిటి? పాలకపక్ష ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా తెచ్చిన నిధులు ఏమైనా ఉన్నాయా? అంటే ఏమీ లేవనే చెప్పాలి. కేంద్రం ఇటీవలే వెనుకబడిన జిల్లాగా గుర్తించింది. కేంద్రం నుంచి కూడా ప్రత్యేకంగా నిధులు చూపలేదు. వెనుకబాటును అధిగమించేందుకు కార్యక్రమాలు లేవు. కార్యాచరణ కనిపించడం లేదు. కొత్త కొత్త ఆలోచనలు చేస్తున్నారు. విజన్‌లు తెరపైకి వస్తున్నాయి. గణాంకాల్లోనే ఇవన్నీ కనిపిస్తున్నాయి. ఐదేళ్లలో సాధించే అభివృద్ధితో పాటు 2047 వరకూ సాధించాల్సిన అభివృద్ధి ఎలా ఉంటుందో కూడా యంత్రాంగం నివేదికలు తయారు చేశారు. వాటిని అమలు చేయాలంటే నిధులు కావాలి. ఆ నిధులు కేంద్రం నుంచి రావడం లేదు. రాష్ట్రం ఇచ్చే పరిస్థితిలో కనిపించడం లేదు. కనీసం ఎన్నికలకు ముందు జిల్లాలో కొన్ని రంగాలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా నిధులు తెచ్చుకున్నా పాలకపక్షం పాత్ర బాగుండేది. ఉమ్మడి జిల్లాలో ▶ 2లో

జిల్లా ఎమ్మెల్యేలతో ఇన్‌ఛార్జి మంత్రి భేటీ 5లో

వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించిన అనంతరం చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

వెట్టి చాకిరి నుంచి 33 మందికి విముక్తి

మెయిన్ 3లో

జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని..
నేడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎస్‌కె మాబు

ప్రజా చైతన్య యాత్రలో గుర్తించిన సమస్యలు పరిష్కరించాలని, ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్ల ప్యాకేజీ కేటాయించాలని కోరుతూ గురువారం నాడు ఉదయం 10:30 గంటలకు ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు బుధవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. పశ్చిమ ప్రకాశంకు ప్రాణాధారమైన వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి.. పూర్తి చేయాలన్నారు. పాలేటిపాడు సంగమేశ్వరం ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలన్నారు. దొనకొండ, దర్శి కనిగిరి, సిఎస్‌పురం ప్రాంతాలలో నిర్మించతలపెట్టిన పరిశ్రమల నిర్మాణానికి ఈ బడ్జెట్లో తగిన నిధులు ఇవ్వాలని కోరుతూ చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి ప్రజలు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అమృతమూర్తికి
..అశ్రుతాంజలి...

మంచికి మారుపేరుగా నిలిచి.
మా అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసి
మాకు మీ ప్రేమ ఆప్యాయత అనురాగాలు మిగిల్చి. దైవ
సన్నిధికి చేరి మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచారు.
కనులు మూసిన తెరిచిన మీ రూపమే మిమ్మల్ని
మరిచిపోవడం మాకు ఈ జన్మకు సాధ్యం కాదు.
మీ తీపి జ్ఞాపకాలు మధుర స్మృతులు మా మదిలో
ఎల్లప్పుడూ మెలుగుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ......

కీ..శే..శ్రీ ప్రేమల లక్ష్మయ్య గారు
మరణం : 04-03-2025
కలికివాయి, శింగరాయకొండ

కుమారులు - కోడళ్ళు
ప్రేమల మల్లికార్జునరావు - సుజాత
ప్రేమల బాబురావు - రాజ్యలక్ష్మి

కూతుళ్లు - అల్లుళ్లు
పొనుగోటి లక్ష్మి - మాలకొండయ్య
జడ సుభాషిని - కోటయ్య

మనుమళ్లు :
ప్రేమల ఎనోష్, పొనుగోటి విఘ్నేష్
జడ తరుణ్, జడ వరుణ్

మనుమరాళ్లు :
మున్నంగి సంధ్యారాణి
పొనుగోటి ఆకాంక్ష, పొనుగోటి హరిత

జ్ఞాపకార్థ కూడిక : తేదీ : 20-03-2025 గురువారం నాడు
శింగరాయకొండ మండలం
కలికివాయ గ్రామంలో మా గృహమునందు జరుగును.

రూ.149 కోట్లతో 337 పనులు

- జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు
- కలెక్టర్ వెంకటమురళి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జలజీవన్ మిషన్ కింద జిల్లాకు రూ.149 కోట్లతో 337 పనులు మంజూరయ్యాయని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్ట్రిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లాస్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, తాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని తాగునీటి పథకాల మరమ్మతులు చేపట్టడానికి గుంటూరు, ప్రకాశం జిల్లా పరిషత్‌లకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి, ఎంత నిధులు విడుదల చేశారు, అనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. తాగునీటి పథకాలకు, బోర్ల మరమ్మత్తులకు, గ్రామస్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరయ్యాయనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మరమ్మతులకు గురైన అంగన్‌వాడీ కేంద్రాలలో టాయిలెట్లను మరమ్మతులు చేపట్టడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో మురుగు నీటి కాలువల నిర్మాణాలకు గ్రామ పంచాయతీకి రూ.50 లక్షల ▶ 2లో

రూ.149 కోట్లతో 337 పనులు

(మొదటిపేజీ తరువాయి)

నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో ఆరు బీచ్‌లు ఉన్నాయని, వాటి వద్ద 10 బయో టాయిలెట్స్ ను ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంపీడీఓ లు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలన్నారు. గ్రామ పంచాయతీల్లో తాగునీరు కలుషితం కాకుండా ప్రతినెలా మెడికల్ మెడికల్ అధికారులు వాటర్ టెస్టింగ్ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణనీటిసరఫరా శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ అనంతరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ,గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఒ కష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఒ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమాలపై సమగ్ర విచారణ

(మొదటిపేజీ తరువాయి)

భూ అక్రమాలు, ఫోర్జరీకి సంబంధించిన 109 కేసులపై ప్రత్యేక దర్యాప్తు బృంద అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్ట్, ఛార్జిషీటు దాఖలు వంటి అంశాలపై పోలీస్ అధికారు లను ఆరా తీశారు. కేసుల సంబంధిత డాక్యుమెంట్స్, సిడి ఫైల్స్ పరిశీలించి కేసుల సత్వర ఛేదింపునకు దోహదపడే పలు సూచనలు, మెళకువలను తెలియజేశారు. ఒకే ప్రాంతానికి చెందిన పలు కేసులను ఇతర పోలీస్ అధికారులకు కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేక దష్టి సారిం చాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని సిట్ అధి కారులకు సూచించారు. నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు, జిల్లా రిజిస్ట్రార్ సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతం చేసి.. నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలన్నారు. పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్‌పి లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్‌పి యు.నాగరాజు, కనిగిరి డిఎస్‌పి సాయి ఈశ్వర్ యశ్వంత్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ దేవ ప్రభాకర్, సిట్ టీం సిఐలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు ఏం సాధించారు.?

(మొదటిపేజీ తరువాయి)

ఇద్దరు మంత్రులున్నారు. విద్యుత్ శాఖ నుంచి జిల్లాకు రెండు భారీ సోలార్ ప్రాజెక్టులను ప్రకటించారు. అంతకుముందు రిలయన్స్ సంస్థ బయోఇంధన ప్లాంటును కనిగిరి వద్ద ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు. ఇవి తప్ప ఏమీ రాలేదు. కీలకమైన వెలిగొండకే నిధులు తేవడంలో వైఫల్యం చెందారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలోనే పోలవరం తర్వాత రెండోదిగా ఉంది. దీనికి మరో రూ.4 వేల కోట్లు కావాలి. రెండేళ్లలో పూర్తి చేస్తామని మంత్రులు చెప్పి కూడా ఆరు నెలలు కావస్తోంది. ఈ ఏడాది కనీసం రూ.2 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తారని భావించారు. అయితే కేవలం రూ.306 కోట్లు మాత్రమే చూపారు. దీని ప్రాధాన్యతను వివరించి నిధుల కేటాయింపులు జరిగే పాత్ర పాలకపక్ష నేతలు పోషించలేదు. బడ్జెట్ ప్రవేశపెట్టే దాకా దీనికి ఎంత కేటాయించారనే దానిపై కనీసం సమాచారం కూడా ఉందా? లేదా? అన్నదీ స్పష్టత లేదు. ఆ ప్రాంత ఎమ్మెల్యేలకు ఎవరికీ తెలియదు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు కలిసి సిఎం చంద్రబాబును కలిసి ఈ ప్రాజెక్టుపై కనీస అభ్యర్థన కూడా చేయలేదు. నిధులు, అవసరాలు మరోసారి ఆయన వద్ద ప్రస్తావించినా కనీసం నిర్వాసితులకైనా ప్యాకేజీల కోసం డబ్బులు చూపేవారని ప్రజలు చూసి చెప్పుకొంటున్నారు. జిల్లా పాలకపక్ష ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ఐక్యత ప్రదర్శించలేకపోయారు. వెలిగొండ వాణిని వినిపించలేకపోయారు. మిగతా సాగునీటి ప్రాజెక్టులకూ నిధులు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఇంకా కనిగిరి, దొనకొండ పరిశ్రమల కేంద్రాలపై స్పష్టత లేదు. ఒంగోలులో ఇళ్లస్థలాలు పెండింగులోనే ఉన్నాయి. రెండు సెంట్లు ఇవ్వాలంటే మరో 500 ఎకరాల భూసేకరణ చేయాలి. ప్రస్తుతం పట్టాలు ఇచ్చిన పేదలు ఎదురుచూస్తున్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కోరారు. నడికుడి-కాళహస్తి, జాతీయ రహదారులకు భూమి కోల్పోయిన రైతులకు పరిహారం అందడం లేదు. దీనిపై కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సభలో ప్రస్తావించారు. దానికి స్పష్టత లేదు. ఇంటింటికి కుళాయి వేసే జలజీవన్‌మిషన్ పథకం కూడా నిలిచిపోయింది. ఈ పథకం కింద కుళాయిలు ఇవ్వాలంటే నాలుగు చోట్ల భారీ తాగునీటి పథకాలు ప్రతిపాదించారు. వాటికి సుమారు రూ.5 వేల కోట్లు కావాలి. ఇప్పుడు ఈ నిధులు కేంద్రం నుంచి వస్తాయా? రాష్ట్రం నుంచి వస్తాయా? అనే దాని కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ తాగునీటి ఎద్దడి తప్పడం లేదు. కీలకమైన జిల్లా డెయిరీ వ్యవహారం మరుగున పడింది. ఎన్నికలకు ముందు డెయిరీకి పూర్వవైభవం తెస్తామని టిడిపి నేతలు ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌కు అప్పగించగా కూటమి ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తోంది. అప్పట్లో లోకేష్ పాదయాత్రలోనూ డెయిరీ వ్యవహారం చర్చకు వచ్చింది. దాన్ని వదిలేయగా ఇప్పుడు డెయిరీ భవనాలు, పాలపొడి ఫ్యాక్టరీ చిల్లచెట్ల మధ్య శిథిలమైపోతున్నాయి. కోట్లాది రూపాయల ఆస్తులు, సంపద నిరుపయోగంగా పడి ఉన్నాయి. పట్టణానికి సమీపంలో ఉన్న డెయిరీ ఆస్తులకు రక్షణ ఉంటుందా? అనే సందేహం కూడా కలుగుతోంది. అలాగే పెట్టి రేపోమాపో ఎవరో ఒకరికి అప్పగించే ప్రక్రియ నడిచినా ఆశ్చర్యం లేదు. ఏదేమైనా జిల్లాలో కీలకమైన అంశాలపై ముందుకుపోయే యత్నం ఇంకా మొదలుకాలేదు. హామీల అమలుకు చర్యలు ఆరంభం కాలేదు. ప్రజాప్రతినిధులు సీరియస్‌గా దృష్టి సారించాలి. నేటితో అసెంబ్లీ సమావేశాలూ ముగియనున్నాయి. జిల్లాకు ఏం సాధించామన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

నవోదయం 2.0పై అవగాహన

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లె మండలం గుడ్డికాయ లంక గ్రామంలో నవోదయం 2.0పై ప్రజలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ దివాకర్ మాట్లాడుతూ గంజాయి, సారాతో పట్టుబడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించే దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా బెల్ట్ షాప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారాపై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూ లన కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 34/2025

పువ్వాడ వెంకట నాగ చక్రపాణి ..... వాది
వర్సెస్
పైడిమర్రి శ్రీనివాసరావు ..... ప్రతివాది
టు,
పైడిమర్రి శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బయ్య నివాసం: డోర్ నెం: 10-316, విజయలక్ష్మి వీధి, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావా వాది, ప్రతివాదిపై ప్రో నోటు బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టులో వేయగా, నీకు నోటీసులు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన నిమిత్తం ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున 15-04-2025 తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావా తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇ.శారద, అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. 56/2024

వెలుగూరి వెంకట సత్య వరప్రసాద్ .... పిటీషనర్
వర్సెస్
బత్తుల గంగయ్య మరియు 15 మంది ఇతరులు .... రెస్పాండెంట్లు

టు: ఆర్-20.
చందలూరి వెంకట కాశయ్య
తండ్రి: సుబ్బయ్య, బొడిచెర్ల గ్రామం, (భూపతిపల్లె) మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-21,
దండే వెంకటనారాయణ
తండ్రి: సుబ్బారావు, బొడిచెర్ల గ్రామం, (భూపతిపల్లె) మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో, పిటిషనర్ దాఖలు చేసిన ఐ.పి.లో మీకు ఎన్నిపర్యాయములు సమన్సు/ నోటీసులు పంపినను తీసుకొనకుండిన కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పత్రికా ముఖంగా తెలియజేయ డమైనది. పైఐ.పి.లో వాయిదా తేదీ 25-03-2025న ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల పై నెంబరు ఐ.పి.లో మీపరోక్షమందు తీర్మానించి విచారించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-03-2025
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

ప్రకటన

నా క్లైంట్ అన్నవరపు సైమన్ కుమార్తె మరియు కసుకుర్తి కరుణాకర్ గారి భార్య అన్నవరపు సుజాత తేదీ.25 ఆగస్టు 2022న షేక్ ఖాశీం సొహెల్ గారి కుమారుడు షేక్ కాలేషా వద్ద కొనుగోలు చేసిన స్థిరాస్తి స్వాధీన పరచిన విక్రయ దస్తావేజు నెంబరు 10368/2022 డాక్యుమెంట్ ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద జిరాక్స్ తీసుకొనుటకు పోవుచుండగా తే:19-3-2025 దీన బండిమీద నుండి జారిపోయినది. సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికిన ఎడల క్రింది అడ్రసు కు తెలియపరచగలరని మనవి చేయడమైనది

ఇట్లు
అక్కరాజు నిర్మల్
న్యాయవాది
9-1-7
శాంకరీ బిల్డింగ్, కోర్టు వీధి
ఒంగోలు-523002
9848546050

నోటీసు
మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 786/24
ఇన్
ఐ.పి. 32/2001

విట్టా వెంకటసుబ్బయ్య మరియు ఇతరులు .... పిటీషనర్లు
వర్సెస్
పందిటి వెంకటేశ్వర్లు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు:
ఆర్-5) పొట్టి శ్రీనివాసులు,
తండ్రి: తిరుమలయ్య, హిందూ, 60 సం॥లు,
నివాసం : దర్గా దగ్గర, కంభం గ్రామం మరియు పోస్టు, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు పిటిషన్‌లో పిటిషనర్స్ దాఖలు చేసిన ఐ.పి. రద్దు పరచడం విషయంలో, విషయం నకై నీకు ఎన్ని పర్యాయములు సమన్సు/నోటీసులు పంపినను తీసుకోనందున కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పత్రిక ముఖంగా తెలియజేయడమైనది. పై ఐ.పి.లో వాయిదా తేదీ :03-04-2025న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, లాయరు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై నీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల పైనెంబరు ఐ.పి.లో నీపరోక్షమందు తీర్మానించి విచారించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 03-04-2025
శ్రీ రామావత్ చిన్న సైదులు నాయక్,
న్యాయవాది, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No : 560/2023

దింటకుర్తి శివప్రసాద్ .. వాది
వర్సెస్
పఠాన్ దాదా ఖలందర్ ఖాన్
వురఫ్ పి.డి.కె.ఖాన్ పోతి
వారసులు పఠాన్ మున్నా వగైరాలు .. ప్రతివాదులు
To
1వ ప్రతివాది: పఠాన్ మున్నా వురఫ్ జీనతున్నిసా భర్త లేట్ పఠాన్ దాదా ఖలందర్ ఖాన్ వురఫ్ పి.డి.కె.ఖాన్, వయస్సు 54 సం.లు,ముస్లిం,గృహిణి
2వ ప్రతివాది: పఠాన్ షమీషర్ ఖాన్ వురఫ్ బాజీ తండ్రి లేట్ పఠాన్ దాదా ఖలందర్ ఖాన్ వురఫ్ పి.డి.కె.ఖాన్, వయస్సు 33 సం.లు, ముస్లిం, ప్రైవేటు ఉద్యోగం,
ఇరువురి నివాసం : మసీదు ఎదురుగా, ఇస్లాం పేట, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకేమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 21-03-2025న ఉదయం గం.10:30 ని. లకు స్వయంగా గాని లేదామీ వకీలు గారి ద్వారా గాని హాజరై, మీఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడుననితెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
స్థలం : గిద్దలూరు **ఇట్లు**
తేదీ : 18-03-2025
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాదివరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.121/202
ఇన్
ఓ.ఎస్. 34/2025

పువ్వాడ వెంకట నాగ చక్రపాణి ..... వాది
వర్సెస్
పైడిమర్రి శ్రీనివాసరావు .... ప్రతివాది
టు,
పైడిమర్రి శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బయ్య నివాసం: డోర్ నెం: 10-316, విజయలక్ష్మి వీధి, మార్కాపురం టౌన్ అండ్ మండలం, ప్రకాశంజిల్లా.

పైనెంబరు దావా మరియు ఐ.ఏ. 121/2025 పిటీషను పెద్మాలు ఆస్తిని జప్తు నిమిత్తం కోర్టులో దాఖలు చేయగా కోర్టు వారు పంపిన నోటీసులు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ తేదీ: 15-04-2025న ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇ.శారద, అడ్వకేట్
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No : 651/2023

కుమ్మరిపల్లి వెంకటేశ్వర్లు .. వాది
వర్సెస్
నారు తిరుమలయ్య .. ప్రతివాది
To
ప్రతివాది :
నారు తిరుమలయ్య తండ్రి రామయ్య,
48 సం.లు, హిందూ, వ్యాపారం,
కోసపల్లి గ్రామం మరియు పోస్టు,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 25-03-2025న ఉదయం గం.10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
స్థలం : గిద్దలూరు **ఇట్లు**
తేదీ : 18-03-2025
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
వాదివరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 1066/2023 in
I.A.No. 1067/2023 in
I.A.No.1068/2023 in
O.S.No. 335/2018

కొంకాల బాల నర్శిరెడ్డి చనిపోతే వారసులు
కొంకాల సుబ్బలక్ష్మమ్మ వగైరాలు
..పిటిషనర్లు / వాదులు
వర్సెస్
శనివారపు బలరామిరెడ్డి చనిపోతే వారసులు
శనివారపు రాములమ్మ వగైరాలు
..రెస్పాండెంట్లు / ప్రతివాదులు
To
6వ రెస్పాండెంట్/ ప్రతివాది
కైపా స్వర్ణలత భర్త కాశిరెడ్డి,
హిందూ, గృహిణి,
అంబవరం గ్రామం, గిద్దలూరు మండలం

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు / వాదులు మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసియున్నారు, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 20-03-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీరు ఆక్షేపణలుంటే తెలుపుకొనేది, లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్

ప్రకృతి వ్యవసాయంతో మేలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు గడించవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిని అన్నారు. కొత్తపట్నం వెలుగు కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన మరియు వెలుగు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పెంచేందుకు వార్షిక ప్రణాళిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రైతులు సాగు చేస్తున్న సాగు వివరాలు నమోదు చేయాలన్నారు. ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమన్నారు. మహిళా సంఘా ల్లోని సభ్యులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మోహన్ రెడ్డి, ఏపీఎం విజయ కుమారి, విస్తరణ అధికారి అజయ్ కుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహులు, కొట్టం, రెడ్డప్ప, ఇందిరా, యూనిట్ ఇంచార్జిలు, ఐ.సిఆర్.పిలు పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా.. మహిళ మృతి

మరో నలుగురికి గాయాలు

మృతి చెందిన అషీర్ బి

ప్రజాశక్తి-పంగులూరు

కూలీలతో వెళ్తున్న ఆటో జాతీయ రహదారిపై ఉన్న దిమ్మెను ఢీకొని బోల్తా ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. మరో నలుగురు మహిళలకు గాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని అలవలపాడు అడ్డరోడ్డు దగ్గర జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముప్పవరం గ్రామానికి చెందిన కూలీల మేస్త్రి షేక్ అషీర్ బి (60) అక్కడికక్కడే మృతి చెందింది. అందిన వివరాల ప్రకారం.. ముప్పవరం గ్రామానికి చెందిన మహిళా కూలీలు మిరపకాయల కోసేందుకు ఆటోలో రావినూతల గ్రామానికి వెళ్తున్నారు. ఆటో అలవలపాడు అడ్డరోడ్డు వద్దకు వెళ్లే సమయానికి రోడ్డుకు అడ్డంగా సిమెంట్ దిమ్మె ఉంది. ఆటోడ్రైవరు ఇమ్మానియేలు గమనించక నేరుగా వెళ్లి దిమ్మను ఢీకొట్టాడు. దీంతో షేక్ అషీర్ బి అక్కడికక్కడే మృతి చెందిం ది. దాసరి పుష్పాలు, కొమ్ము పాపమ్మ, చింతల లక్ష్మి, వలపర్ల భారతీకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి క్షతగాత్రులను మార్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆటో డ్రైవర్ ఇమ్మాని యేల్‌కు శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండటంతో ఆయన్ని గుంటూరు వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ వినోద్ బాబు తెలిపారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైమ్ కాలమ్

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రవీందర్

యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-కర్లపాలెం

యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన కర్లపాలెంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని 30 సంవత్సరాల యువకుడు కర్లపాలెంలోని అగ్రహారం రోడ్డులో మృతి చెంది ఉన్నాడని వీఆర్వో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రవీంద్ర ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి పేరు వైకుంటం అని అతను రోడ్ల వెంట ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరుకుంటూ ఉంటాడని ఎస్సై రవీంద్ర తెలిపారు. మంగళవారం మద్యం సేవించినట్లు వైకుంఠంతో పాటు ఉన్న యువకులు చెప్పినట్లు తెలిపారు. మృతుడు వైకుంఠంకు కుటుంబీకులు ఎవరూ లేరని అతనిది ఏ ఊరో కూడా తెలియదని కర్లపాలెం యువకులు తెలియజేసినట్లు ఎస్సై రవీంద్ర వివరించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు.

బాకీ తీర్చినా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు..

సబ్ కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు

సమస్య వివరిస్తున్న బాధితులు

ప్రజాశక్తి-మార్కాపురం

తీసుకున్న రుణం వడ్డీతో సహా తీర్చినా... ముందుగా ఇచ్చిన ఖాళీ చెక్కుతో ఇంకా చెల్లించాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఓ బాధిత కుటుంబం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్‌ను బుధవారం ఆశ్రయించింది. బాధితులు చెప్పిన కథనం మేరకు... కంభంలోని అరాఫత్ నగర్‌లో నివాసం ఉంటున్న షేక్ రిజ్వానా అలియాస్ సమీరా వద్ద షేక్ మాబు ఖాతుం రూ. 30వేలు అప్పుగా 2022లో తీసుకున్నారు. ఇందుకు గాను ప్రామిసరీ నోటుతో పాటు ఖాళీ చెక్కు ఇచ్చారు. ఒకసారి రూ.20 వేలు, 2024లో మిగిలిన మొత్తం వడ్డీతో సహా చెల్లించారు. ప్రామిసరీ నోటు, ఖాళీ చెక్కు ఇవ్వాలని కోరగా ఇంకా రూ.3 లక్షలు ఇవ్వాలని, ఆ మొత్తం ఇచ్చిన తరువాత చెక్కు ఇస్తామని బెదిరించారు. దీంతో బాధితులు తీసుకున్నది రూ.30 వేలే కదా ఇలా మాట్లాడుతారేమిటని ప్రశ్నించారు. ఈ క్రమంలో వారిరువురు దాడికి పాల్పడ్డారు. ఇదే విషయమై గతంలో కూడా ఇరువురి మధ్య గొడవలు ఉన్నాయి. గతంలో సమీరాపై కేసు కూడా నమోదయింది. దీంతో షేక్ మాబు ఖాతుంపై కక్ష పెంచుకున్న సమీరా ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ చెప్పుకోలేని విధంగా తూలనాడుతూ సమీరా పోస్టులు పెట్టేది. బాధితులకు అండగా నిలిచిన సుభానీ, హాకీమ్, అన్వర్, ఖాజావలిలపై కూడా ఇన్‌స్ట్రాగ్రామ్‌లో వారి ఫోటోలు పెడుతూ వారి సంస్థ పేర్లతో బూతు పురాణం మొదలు పెట్టింది. వారు కూడా పోలీసు స్టేషన్‌లో సమీరాపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సమీరా ఆగడాలను అరికట్టాలని, తమను డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తోందని, మమ్మల్ని కాపాడాలని బాధిత కుటుంబీకులు మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట్ త్రివినాగ్‌ను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. డిఎస్‌పి డాక్టర్ యు.నాగరాజుకు కూడా జరిగిన అన్యాయం గురించి వివరించారు.

కాలిపోయిన బస్సు

ఆగి వున్న బస్సు దగ్ధం

బ్యాటరీ వేడెక్కి చెలరేగిన మంటలు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెరువుకొమ్ముపాలెం ఉన్నత పాఠశాల సమీపంలో స్కూలు బస్సు దగ్ధమైంది. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం కందుకూరు గాయత్రి డిగ్రీ కళాశాల యాజమాన్యం బస్సు ఏర్పాటు చేసింది. బుధవారం విద్యార్థులను ఇళ్లకు చేర్చి బస్సును చెరువుకొమ్ముపాలెం పాఠశాల ఉంచారు. మధ్యాహ్నం ఆగి ఉన్న బస్సులో ఒక్కసారిగా మంటలు వ్యాపించి బస్సు దగ్ధమైంది. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను స్థానికుల సహాయంతో అదుపులోకి తెచ్చారు. బస్సు డ్రైవర్ మాట్లాడుతూ బ్యాటరీ ఎండలకు వేడెక్కి మంటలు చెలరేగి ఉంటాయని తెలిపారు.

డివైడర్‌పై ఎక్కిన కారు

కారును ఢీకొన్న అంబులెన్స్

డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

కారును వెనుక నుంచి అంబులెన్స్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సింగరాయకొండ పరిధిలోని కనుమళ్ల రన్వే దగ్గర జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు.. టంగుటూరు మండలం కాకుటూరువారిపాలెంకి చెందిన వ్యక్తి తన ముగ్గురు చిన్నారులతో కలిసి కారులో శ్రీకాళహస్తిలోని బంధువుల ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు రన్వే మీద నుంచి కందుకూరు ఫ్లైవర్ బ్రిడ్జి ఎక్కుతున్న సమయంలో వెనుక నుంచి వస్తున్న అంబులెన్స్ కారు వెనక భాగాన ఢీకొట్టింది. డ్రైవర్ కారును డివైడర్‌పైకి ఎక్కించాడు. దీంతో డ్రైవర్ సాయికి గాయాలు అయ్యాయి. సాయిని హైవే అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కారులో ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో వ్యక్తితో పాటు ముగ్గురు చిన్నారులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఒక్కసారికి కారు డివైడర్‌పైకి ఎక్కడంతో చిన్నారులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో కారు ముందు, వెనుక భాగం దెబ్బతింది. హైవే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్రమంత్రి పెమ్మసానికి వినతి పత్రం అందజేస్తున్న దామచర్ల సత్య

కేంద్రమంత్రి పెమ్మసానిని కలిసిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-సింగరాయకొండ

కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) బుధవారం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి ఢిల్లీలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూమి వనరుల శాఖ తరపున భారత ప్రభుత్వం 2021 ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టులకు అనుమతించిందని ఈ ప్రాజెక్టు పనులు పూర్తయ్యే విధంగా చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో లక్ష 50 వేల హెక్టార్ల కన్నా ఎక్కువ భూమిని ఈ ప్రోగ్రాం కింద పునరుత్పత్తి చేయడానికి 41 కొత్త వాటర్ షెడ్ల ప్రాజెక్టులను అనుమతించాల్సిందిగా కోరారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపినట్లు సత్య తెలిపారు.

రామతీర్థం చెంతనే ఉన్నా.. తాగునీటికి అవస్థలే

క్రిస్టియన్ పాలెంలో నీరందని పరిస్థితి

ప్రజాచైతన్యయాత్రలో వెలుగు చూసిన సమస్యలు

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం రిజర్వాయర్ చెంతనే ఉన్నా గుక్కెడు తాగునీటికి అవస్థలు పడుతున్నామని చీమకుర్తి పట్టణంలోని క్రిస్టియన్‌పాలెం కాలనీవాసులు ప్రజాచైతన్య యాత్రలో సీపీఎం నేతల ఎదుట వాపోయారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం బృందం స్థానిక క్రిస్టియన్ పాలెం కాలనీలో తిరిగి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీల్లో తాగునీటికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రామతీర్థం రిజర్వాయర్ చీమకుర్తికి దగ్గర్లోనే ఉన్నప్పటికీ చీమకుర్తి పట్టణంలోని శివారు కాలనీలకు మంచినీరు అందని పరిస్థితి ఉండటం పాలకులకు సిగ్గుచేటని పేర్కొన్నారు. వెంటనే తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. నేడు జిల్లా కలెక్టరేట్ ఎదురు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు టి.రామారావు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు గాయం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గాయపడిన ఎమ్మెల్యే విజయకుమార్

విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం లో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ పోటీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ గాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కింద పడిపోవడంతో ఆయన ముఖానికి గాయాలయ్యాయి. వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స చేశారు. కుట్లు వేయవలసి ఉండటంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు.

ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో రైతులందరు భాగస్వాములు కావాలని ఐకెపి ఏపీఎం నూనె వెంకటయ్య అన్నారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులోని వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో గల తొమ్మిది సూత్రాలను గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె కాశయ్య ప్రకృతి వ్యవసాయంలోని పిఎండీస్ గురించి వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని పాటించే విధంగా అవగాహన కల్పించారు. ఈ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను ప్రకృతి వ్యవసాయ, వెలుగు సిబ్బంది ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వివోఎలు, విఎఎలు, ఐసీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-ముండ్లమూరు

పట్టుబడిన రేషన్ బియ్యం

ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేశారు. ముండ్లమూరు పసుపుగల్లు మధ్యలోని కోళ్లఫారంలో అక్రమంగా ఉంచిన 13 క్వింటల్ రేషన్ బియ్యాన్ను డిప్యూటీ తహశీల్దార్ రాధాకృష్ణ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ మూర్తి, వీఆర్వో టి.దయానందం పాల్గొన్నారు. 6ఎ కేసు నమోదు చేసి పట్టుబడిన బియ్యాన్ని వీఆర్వోకు అప్పగించినట్లు డీటీ తెలిపారు.

రైల్వే గేట్లు పడితే.. నరకమే..

- భారీగా నిలిచిపోతున్న వాహనాలు
- రాకపోకలకు ఇక్కట్లు
- ట్రాఫిక్ తో పోలీసులకు తలనొప్పిగా మారిన వైనం

ఫైర్ స్టేషన్ గేటు వద్ద బారులు తీరిన ద్విచక్ర వాహనాలు

పేరాల గేటు సెంటర్‌లో నిలిచిన ట్రిప్పర్లు

ప్రజాశక్తి- చీరాల

రైళ్ల రాకపోకల సమయంలో గేట్లు వేస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. సుమారు అరగంట సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. చీరాలలో కారంచేడు వెళ్లే రోడ్డు, అగ్నిమాపక కేంద్రం, ఐటిసి, స్వర్ణ ప్రాంతాల్లో రైల్వే గేట్లు ఉన్నాయి. ఈ గేట్ల ద్వారా ప్రజలు నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. గేటు పడితే వాహనాలు బారులు తీరుతున్నాయి. కొందరు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. మరికొందరు తప్పనిసరి పరిస్థితుల్లో గేటు వద్దనే పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. గేటు పడితే సుమారు అరగంట నుంచి గంట సేపువేచి చూడాల్సి వస్తుంది. ప్రస్తుతం వేసవి కావడంతో ద్విచక్ర వాహనదారులు అనేక కష్టాలకు గురవుతున్నారు. చీరాల పట్టణంలో 33 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డుల ప్రజలు రైల్వే గేట్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయానే స్కూలుకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, స్కూల్, కళాశాల బస్సులు అన్ని రైల్వే గేట్లు మీదగానే రాకపోకలు సాగించాల్సిఉంది. రైళ్ల రాకపోకల సమయంలో గేటు మూస్తే వాహనాలు బారులు తీరుతున్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం ఏడు నుంచి10 గంటల వరకూ గేట్ల వద్ద ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది. సాయంత్రం నాలుగు నుంచి 7 వరకు అదే పరిస్థితి ఉంటుంది. ఇది నిత్యం తలెత్తే పరిస్థితులు. పిషింగ్ హార్బర్ కోసం పిడుగు రాళ్ల నుంచి చీరాల వాడరేవు వరకూ జాతీయ రహదారి నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభించారు. దీంతో ఇసుక, మట్టి, కంకర, సిమెంట్ మిక్సర్ లోడ్‌లతో వాహనాలు పర్చూరు వైపు నుంచి చీరాల వాడరేవు వరకూ రాకపోకలు సాగిస్తున్నాయి. పెద్ద వాహనాలు కారంచేడు గేటు సెంటర్‌లో రాకపోకలు సాగించే క్రమంలో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది మారింది. అదేవిధంగా చీరాల పట్టణంలోని ఫైర్ స్టేషన్ వద్ద నున్న గేటు పరిస్థితి కూడా చెప్పనక్కర్లేదు.ఈ గేటుకు 100 మీటర్ల దూరంలో రైల్వే స్టేషన్ ఉంది. రైల్వే మూడో లైవన్ నిర్మాణ పనులు చేపట్టారు. రైళ్ల రాకపోకల సంఖ్య పెరిగింది. దీంతో ఎక్కువ సేపు గేట్లు మూత వేయాల్సి వస్తుంది. అత్యవసర సమయాల్లో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గంత్యరం లేక సుమరు 2 కిలోమీటర్ల దూరం తిరిగి రావాల్సి వస్తుంది. ఇక్కడ ఆర్ఒబి నిర్మాణం జరగాల్సి ఉండగా పలుమార్లు కొలతలు వేశారు. 15 సంవత్సరాల ఆర్ఒబి నిర్మాణం నుంచి ప్రతి పాదనలకే పరిమితమైంది. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే కష్టాలు తీరుతాయని వాహనదారులు అంటున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు గేటు దాటాలంటే నరకప్రాయంగా ఉంది. ఇటీవల అంబులెన్స్‌లో ఓ రోగి వైద్యశాలకు తీసుకెళ్లేందుకు అగ్నిమాపక కేంద్ర వద్ద రైల్వే గేట్ వైపు వచ్చారు. అక్కడ గేటు వేసి ఉంది. గేటు ఎప్పుడు తీస్తారో తెలియని పరిస్థితి. దీంతో రోగిని చేతులపై మోసుకుంటూ గేటు దాటించారు.కారంచేడు గేటు సెంటర్, ఫైర్ స్టేషన్ గేటు వద్ద కలుగుతున్న ట్రాఫిక్ అంతరాయం ట్రాఫిక్ పోలీసులకు సైతం తలనొప్పిగా మారింది. ఫైర్‌స్టేషన్ వద్ద ఆర్ఒబి బ్రిడ్జిని నిర్మిస్తే వాహనాల దారులకు కష్టాలు తీరుతాయి. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ఆ దిశగా అధికారులు, పాలకులు దృష్టి సారించాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

కరాటే పోటీల్లో బాపట్ల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బాపట్ల

మచిలీపట్నంలో ఈనెల 16న ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాపట్ల విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటినట్లు కోచ్ ఎర్రా నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాలు, పలు రాష్ట్రా లకు చెందిన 500 క్రీడాకారులు పాల్గొనున్నట్లు ఆయనతెలిపారు. బాపట్ల విద్యార్థులు జూనియర్ కటా విభాగంలో పి. యశస్విన్, పి. రామ్ రవణ్యా, సోను నాగసాయి పసిడి పతకాలు సాధించినట్లు తెలిపారు. సిహెచ్ జయంతి బాబు రజిత పథకం సాధించ్నిట్లు తెలిపారు. ఏ. వైష్ణవ్, కె. పర్ణిక సాయి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా గూడవల్లికి చెందిన ఎం. కార్తీక్, పి. బాలాజీ, సిహెచ్ కీర్తన, ఎ. నిత్యా, హరి చరిత, గగన, ప్రశంస, అయిష, కిషోరి పసిడి పతకాలు, పి. ఖుషి, సి హెచ్. ధన్య, ఎ. సోహిత, దీక్షిత, కీర్తన, రజిత, కె.జయంతి, జె. సాన్విత కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలు, కోచ్ యర్రా నాగేశ్వరరావు, టోర్నమెంట్ టీం మేనేజర్లు అవినాష్,గోపి పలువురు అభినందించారు.

వైద్యులను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

200 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- చీరాల

పని ఒత్తిడి, శారీరక శ్రమ, వ్యాయామం, ఆరోగ్యంపై అప్రమత్తత లేకపోవటం వల్లే ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వికాస్ హాస్పిటల్స్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ డాక్టర్ బి.నాగరాజు తెలిపారు. మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ 46 వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు వికాస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి నాగరాజు, వ్యాస్క్యులర్ వైద్యులు డాక్టర్ నాగులపాటి సురేంద్ర, న్యూరాలజీ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో ఉచిత ఓపితోపాటు అవసరమైన వారికి కలర్ డాకులర్, ఈసీజీ, జిఆర్బిఎస్, బిపి, 2డి ఎకో పరీక్షలను నిర్వహించారు.చీరాల పరిసర ప్రాంతాలకు చెందిన 200 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. స్టాక్ మార్కెట్ చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు మూడు నెలల తర్వాత మళ్లీ చీరాలలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తామని వికాస్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ శిభిరంలో ఎంజిసి క్లాత్ మార్కెట్ అధ్యక్షుడు వేముల చంద్రశేఖర్, సెక్రటరీ తాతా కుమార్ స్వామి, వైస్ ప్రసిడెంట్ గుర్రం రాఘవ, టిటిఎంఎ అధ్యక్షులు వేణు గోపాల్,శ్రీమన్నారాయణ, శ్రీ రాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు

ప్రజాశక్తి - రేపల్లె

మండల పరిధిలోని చెన్నుపల్లి వారిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి హామీ పనులు చేసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అధికారులు సైతం పనులను పర్యవేక్షిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి కూలీలు పనులు చేసేసమయంలో తప్పకుండా జాగ్రత్తలు వహించాలని గ్రామ సర్పంచి ముత్తిరెడ్డి జయరామయ్య సూచించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు.

24న ధర్నాను జయప్రదం చేయాలి : సిపిఎం

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ కోరారు. మండల పరిధిలోని ఆరవపల్లి వద్ద వివిధ దశల్లో నిర్మాణం నిలిచిపోయి ఉన్న టిడ్కో గృహాలను సిపిఎం బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ గత ఏడేళ్ల క్రితం 12.78 సెంట్ల భూమిలో 1344 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాల నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. లబ్ధిదారుల వాటాగా రూ. 12,500, రూ.లక్ష రూపాయల వంతున డిపాజిట్ చేయించుకున్నట్లు తెలిపారు. గృహా నిర్మాణాల కోసం లబ్ధిదారులతో పేరుతో బ్యాంకుల రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే రుణాలు చెల్లించాల్సిన బ్యాంకర్ల లబ్ధిదారులకు నోటీసులు పంపుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో పడుతున్న నగదును కూడా బ్యాంకరుల జమ చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినప్పటికీ పనులు ప్రారంభించలేదన్నారు. 300 ఇళ్ల నిర్మాణం 70 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన 1100 ఇళ్లకు సంబంధించి పనులు బేస్ మట్టం దశలో ఉన్నట్లు తెలిపారు. బేస్‌మట్టం కోసం ఏర్పాటు చేసిన ఇనుప సువ్వలు శిథిలావస్థకు చేరినట్లు తెలిపారు. బేస్ మట్టాలు పెద్ద పెద్ద చెట్లకు నిండిపోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు, టిడ్కో లబ్ధిదారులు కెవి.లక్ష్మణరావు, కె.ఆశీర్వాదం, బి.ఆగస్టీన్, కె.రమేష్, ఎల్.గోపి, కె.నాంచారమ్మ పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు లేక ఇక్కట్లు

ప్రజా చైతన్య యాత్ర బృంద ఎదుట కాలువగట్ల వాసుల ఆవేదన

స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- అమృతలూరు

కాలువ కట్టలపై నివాసం ఉంటున్న తమకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేయాలని అమృతలూరు గ్రామస్తులు కోరారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం బుధవారం అమృతలూరులో పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట ఏకరువు పెట్టారు. కాలువ కట్టలపై నివాసం ఉంటున్న తమ సస్యలను గురించి పట్టించుకున్న నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.శ్మశాన స్థలాన్ని కేటాయించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉపాధి పనులు 100 రోజులు కల్పించడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వేమూరు నియోజకవర్గ నాయకుడు బి. ఆగస్టిన్, స్థానిక నాయకులు చావలి రమేష్, రావి అశోక్, పి.రాజు, కాలువగట్ల వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన సిపిఎం పోరాటం

పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి- అద్దంకి

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అద్దంకి పట్టణం ఏడవ వార్డు ఏకలవ్య నగర్ (ఎరుకల కాలనీ)లో సమస్యలను పరిష్క రించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దీంతో స్పందించిన అధికారులు ఏకలవ్య నగర్‌లో పరిశుధ్య కార్మికుల చేత బుధవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి తగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆందోళన ఫలితంగా సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు తెలిపారు. పట్టణం లోని పేదల నివాస ప్రాంతాలు దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. అధికారులు స్పందించి ఎస్సి,ఎస్‌టి వాసుల కాలనీలను పరిశీలించి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఏడవ వార్డులో సమస్య పట్ల వెంటనే స్పందించి పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులకు అభినందనలు తెలిపారు.

జిల్లా ఎమ్మెల్యేలతో ఇన్‌ఛార్జి మంత్రి భేటీ

ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలతో రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమావేశమయ్యారు. జిల్లాలోని ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. బుధవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలతో సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయటం, రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ, జిల్లాకు రావాల్సిన తాగునీటి జలాలు విడుదల, రహదారుల నిర్మాణం, కొత్తపట్నంలో ప్రభుత్వం కేటాయించిన హార్బర్ నిర్మాణం, ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో పాటు పలు ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేలు చర్చించారు. సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, వాలంటీర్లు, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో నాటుసారా నిర్మూలనకు కృషి

డిఆర్‌ఒ చినఓబులేసు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమావేశంలో పాల్గొన్న డిఆర్‌ఒ, ఎక్సైజ్ జిల్లా అధికారులు

జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాటుసారా నిర్మూలనకు ప్రారంభించిన నవోదయం 2.0 లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌ఒ ఆధ్వర్యంలో మీకోసం సమావేశ మందిరంలో బుధవారం లైన్ డిపార్ట్‌మెంట్స్ సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో నాటుసారా నిర్మూలన, తాగితే ప్రజలకు వచ్చే నష్టాలు, అవగాహన సదస్సులు వంటి అంశాలు చర్చించారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ కె. విజయ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఖాజా మొహియుద్దీన్, జిల్లా అటవీ అధికారి, ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యద్రా వెంకట్, మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. బాలయ్య, ఇతర ఎక్సైజ్ అధికారులు, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు..

- 12 మంది వాహనదారులకు 36 వేలు జరిమానా
- ఒకరికి జైలు శిక్ష
- ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

ట్రాఫిక్ సిఐ పాండురంగారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ఈవిధంగా నడిపితే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవని ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై.పాండురంగారావు హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ ఉత్తర్వుల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 12 మందికి జరిమానాలు విధించారు. బుధవారం 12 మందిని స్పెషల్ జెఎఫ్‌సిఎం మేజిస్ట్రేట్ వైఎస్ రామారావు వద్ద హాజరు పరచగా వారిలో 11 మంది వాహనదారులకు రూ.31 వేల జరిమానా మరియు ఒక్క వాహనదారుడికి రూ.5 వేల జరిమానా, 2 రోజులు బెయిల్ లేని జైలు శిక్షను విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదన్నారు. మోటార్ వెహికల్ చట్టం నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆయన కోరారు.

పర్యాటక రంగానికి 'ఆదరణ'

టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మాట్లాడుతున్న నూకసాని బాలాజీ

ఆదరణ-3 పథకంలో లబ్ధిదారులకు నిర్దేశించిన అధునాతనమైన యూనిట్లు పర్యాటక రంగానికి దోహదపడతాయని టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక కలెక్టర్ గ్రీవెన్స్ సమావేశపు హాలులో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదరణ 3 పథకం లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేదిగానే కాకుండా ఎంచుకున్న యూనిట్లతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆదరణ -3 పథకం ద్వారా లబ్దిదారుల కుటుంబాలు శాశ్వత ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ వృత్తి సంఘాల నాయకులు, బిసి కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో నష్టపోయాం..

- ఎకరాకు 15 క్వింటాళ్లు కూడా దిగుబడి రాలేదు..
- నష్టపరిహారం ఇవ్వాలి
- రైతుసంఘం ఎదుట మొక్కజొన్న రైతుల ఆవేదన

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

వ్యాపారుల మాటలు విని.. నకిలీ విత్తనాలు వేసి.. నష్టపోయామని, నష్టపరిహారం ఇవ్వాలని మొక్కజొన్న రైతులు రైతుసంఘం, కెవిపిఎస్ నేతల ఎదుట వాపోయారు. త్రిపురాంతకం మండలంలోని కంకణాలపల్లె పంచాయతీలోని మొక్కజొన్న వేసిన రెండు వందల ఎకరాల రైతులతో బుధవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంత్ బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడారు. పొలాలను పరిశీలన చేశారు. కంకణాలపల్లె రైతులు మాట్లాడుతూ గద్దలపాటి వెంకట్రావు, బీవీ రెడ్డి, వెంకారెడ్డి, రసూల్ ద్వారా ద్వారా కంపెనీ నుండి మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా కంపెనీవారు ఎకరాకు 30 క్వింటాలు పండుతాయని, వాటిని మరలా కంపెనీవారే టన్నుకు 26 వేల రూపాయలకు కొనుగోలు చేస్తామని చెప్పారని తెలిపారు. పెట్టుబడి సహాయంగా కంపెనీవారే ఎకరాకు కొంత డబ్బులు మరియు పురుగు మందులు సరఫరా చేశారన్నారు. తాము ఐదు నెలలు కష్టపడి పంట పండించగా ఎకరాకు 10 నుండి 15 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదని రైతులు వాపోయారు. ప్రతి ఎకరాకు 50 వేల ఖర్చు అయిందని, పంట అమ్మగా సగం డబ్బులు కూడా రాలేదని తెలిపారు. ఈ విషయమై విత్తనాలు సరఫరా చేసినటువంటి విత్తన కంపెనీ యజమాని బీవీరెడ్డితో మాట్లాడగా రైతులు పండించడం చేతకానందు వల్లే దిగుబడి తగ్గిందని, తాము ఇచ్చిన విత్తనాలలో ఎటువంటి లోపం లేదని చెప్పారు. వ్యవసాయ శాఖ వారు ఈక్రాప్ కూడా చేయలేదు. రైతు సేవా కేంద్రం ఇన్చార్జి పవన్ కుమార్‌ని అడగా విత్తన ఉత్పత్తి కోసం వేసిన మొక్కజొన్న పంటకు ఈ క్రాఫ్ చేయవలసిన అవసరం లేదని చెప్పారు. కావున వెంటనే వ్యవసాయ అధికారులు పరిశీలించి విత్తన కంపెనీ వారిపై తగు చర్యలు తీసుకొని, రైతులకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా జయంతిబాబు, రఘురామ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా నాయకులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.టి. ఆంజనేయులు, రైతులు లాజరు, మురికిపూడి ఆశీర్వాదం, పల్లె విజయమ్మ, గార్లపాటి లాజరు, నార్లపాటి నాగయ్య, ఉప్పలపాటి జాను, బోయినపల్లి అంకయ్య, బోయలపల్లి పకీరు, ఉప్పలపాటి మార్కు, బోయలపల్లి మోషే, ముట్టుకూరి రుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మనోబలానికి మచ్చుతునక 'సునీతా విలియమ్స్'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

తొమ్మిది రోజుల ప్రయాణం కోసమని వెళ్లి.. తొమ్మిది నెలల పాటు అంతరిక్షం లోనే ఉండి నేడు అవనికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ మహిళాలోకానికి స్ఫూర్తి అని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ కొనియాడారు. బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళాభ్యుదయ సమితి మరియు నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, మారేపల్లి సూర్య కుమారి, నాళం నరసమ్మ, అరుణ పాల్గొన్నారు.

బేడ జంగాల హర్షం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బేడ జంగాలను రెల్లి ఉప కులాలలో చేర్చటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బేడ జంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉద్దండ మల్లికార్జునరావు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎంసిఎ భవన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు రాష్ట్ర అధ్యక్షుడు దూపం సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బేడ జంగం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎనగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మరిపూడి భద్రయ్య, జిల్లా కార్యదర్శి ఈయనగంటి ఆనందరావు, శంకర్‌రావు పాల్గొన్నారు.

అన్ని కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గ్రేడింగ్ మెళకువలు పాటించడం వల్ల అధిక రేటు పొందే అవకాశం ఉంటుందని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు రైతులకు సూచించారు. బుధవారం నాడు ఒంగోలు టొబాకో బోర్డు పరిధిలోని 11 వేలం కేంద్రాలలో కొనుగోళ్ళను ప్రారంభించారు. ఆయన ఎల్లంపల్లి, ఒంగోలు 2 వేలం కేంద్రాలను సందర్శించారు. బుధవారం నాడు బోర్డు పరిధిలో 1420 బేళ్ళు అమ్ముడయ్యాయి. గరిష్టంగా కిలో రూ.280, కనిష్టంగా కిలో రూ.260 చెల్లించారు.

పోర్టుల అభివృద్ధిపై చొరవ తీసుకోండి

ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

కేంద్ర మంత్రితో దామచర్ల సత్య

ఆంధ్రప్రదేశ్‌లో పోర్టుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కోరారు. బుధవారం నాడు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో కలిసి దామచర్ల సత్య న్యూఢిల్లీలోని పెట్టుబడులు మౌలిక సదుపాయాలపై నేషనల్ సాగరమాల ఎపెక్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సముద్ర రవాణా పోర్టుల అభివృద్ధి జలమార్గాల వినియోగం మీద ఈ సమావేశాలు నిర్వహించారు. సముద్ర రవాణా పోర్టు మౌలిక అభివృద్ధి ద్వారా ఆర్థిక అభివృద్ధి పెంచవచ్చని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ సాగర ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులని కోరారు. ఆ సమావేశం అనంతరం జాతీయ అపెక్స్ కమిటీ సమావేశం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో నిర్వహించిన ఈ సమావేశానికి గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కర్ణాటక పోర్టుల శాఖ మంత్రి ఎం ఏ స్ వైద్యతో ఈ సమావేశంలో కలిసి చర్చించడం జరిగింది. కేంద్ర ఫిషింగ్ పోర్ట్ వాటర్ వే మంత్రి సదానంద్ సోనావాల్ తో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా సముద్ర రవాణా పోర్టుల అభివృద్ధి జలమార్గాల వినియోగాల వంటి అంశాలపై దామచర్ల సత్య చర్చించారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహిళా నేతలు

భూస్వామ్య కుటుంబంలో పుట్టి, భూస్వాముల దురాగతాలపై తుపాకీ ఎక్కుపెట్టి, పటేల్ పట్వారీ దొరలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు మల్లు స్వరాజ్యం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. మాజీ శాసనసభ్యులు, మహిళా ఉద్యమ నేత, తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తతీయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మహిళలు సనాతన సాంప్రదాయాలకు కట్టుబడి ఇంటి నుండి బయటకు రాలేని స్థితిలో ఆయుధాలు పట్టి, సాయుధ పోరాటంలో నిలిచిన వీరమాత మల్లు స్వరాజ్యం అని అన్నారు. తొలుత మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు వై.ఆంజనీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి.రాజ్యలక్ష్మి, బి.గోవిందమ్మ, కె. రాణి, పి. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్లకు మరమ్మతులు చేసి నీళ్లివ్వాలి..

లక్కవరంలో మాట్లాడుతున్న ఏవో ప్రసాదరావు

పంట నమోదు జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని లక్కవరం, దోసకాయలపాడు గ్రామాల్లో వ్యవసాశాఖ అధికారి బి ప్రసాదరావు ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబిలో వేసుకున్న పంటల నమోదు జాబితాలను ప్రతి రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శింస్తున్నట్లు తెలిపారు. జాబితాలోని వివరాలను రైతులు సరిచూసుకోవాలని సూచించారు. జాబితాలో ఏమైనా తప్పులుంటే ఈ నెల 22లోగా వివిఎలకు అర్జీల రూపంలో అందజేయాలని అన్నారు. సదరు జాబితా తుది వివరాలు ప్రదర్శించిన తరువాత మార్పు, చేర్పులకు ఏ మాత్రం అవకాశం ఉండదన్నారు. కార్యక్రమంలో వివిఎలు వీరాంజనేయులు, భార్గవి, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

ఎస్ఐ ఎం మురళి

ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఎస్ఐ ఎం మురళి సూచించారు. మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి ఒక సీసీ కెమెరా బిగించుకుంటే ఇంటికి ఒక పోలీస్ ఉన్నట్లేనని తెలిపారు. ప్రధానంగా దర్శి పట్టణంలో అందరు ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సిసి కెమేరాలు ఉంటే ఎలాంటి భయం ఉండదన్నారు. ఇది తప్పనిసరిగా అందరు పాటించాలని అన్నారు.

డిప్యూటీ మేనేజర్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - దొనకొండ

భారతదేశంలో అన్నీ ప్రాంతాల్లో భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగౌన సేవలందిస్తూ ముందుకు సాగుతుందని ఎస్‌బిఐ గుంటూరు డిన్యూటీ జనరల్ మేనేజర్ కృష్ణకుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌బిఐ అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్‌ను ఆయన ఖాతాదారులతోకలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మూడవ వంతు ప్రజలు ఎస్‌బిఐలో ఖాతాదారులుగా ఉన్నారని అన్నారు. వారందరికీ స్టేట్ బ్యాంక్ మెరుగౌన సౌకర్యాలను అందిస్తుందని అన్నారు. ఖాతాదారుల మన్ననలు పొందుతుందన్నారు. దొనకొండలో అన్నీ సౌకర్యాలతో నూతనంగా బ్రాంచ్ ఏర్పాటు చేయటం ఎంతో ఆనంధంగా ఉందన్నారు. కందుకూరు రీజనల్ మేనేజర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష, విజ్ఞప్తి మేరకు దొనకొండలో బ్రాంచ్ ఏర్పాటుకు తాను ప్రతిపాదించినట్లు తెలిపారు. దొనకొండ చుట్టు ప్రక్కల 25 కిలోమీటర్ల దూరంలో దర్శి, పొదిలి, మార్కాపురం పట్టణాల్లో ఎస్‌బిఐ బ్రాంచ్‌లు ఉన్నా యని అన్నారు. దొనకొండ ప్రాంత ప్రజలకు ఎస్‌బిఐ సేవలందించాలనే ధ్యేయంతో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖాతాదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకొని బ్రాంచ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు డిప్యూటీ మేనేజర్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యకమ్రంలో బ్రాంచ్ మేనేజర్ సాయిరాం, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ పరిధిలోని ఆర్అండ్‌బి రోడ్డు నుండి ఎగువపల్లి గ్రామానికి పోయే త్రాగునీటి పైపులు పగిలిపోయి నీరు వృధాగా పోతున్నదని, వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి నీటిని అందించే నిమిత్తం బోర్వెల్ వేశారు. కరెంటు ఉన్న సమయంలో 24 గంటలు ఆ బోర్ ఆడుతూనే ఉంటుంది. బోరు సమీపంలో మూడు నెలల క్రితం భూమిలో పైపులు పగిలిపోయి నీళు బయటికి వచ్చి రోడ్డుపై ప్రవహిస్తున్న పటికీ ఎవరు పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. నీరు నిల్వ ఉండటం వలన రోడ్డు అంతా గుంతల మయంగా

భూమిలో పైపులు పగిలి రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

మారింది. ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ ఎఇ మోహన్‌రావుకు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డికి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ పైపులు మరమ్మత్తు చేయకుండా ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ఎగువపల్లి గ్రామం వరకు వేసిన స్ట్రీట్ లైట్లు నాలుగు నెలల నుండి నిరుపయోగంగా ఉన్నాయి. లైన్మెన్ పంపి వాటికి మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని, గ్రామంలో కొన్నిచోట్ల వీధిలైట్లు 24 గంటలు వెలుగుతూనే ఉన్నాయి. ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు తెలిపారు. పైపులైన్ గురించి ఆర్డబ్ల్యూఎస్ అధికారి కనీసం పట్టించుకోవడం కూడా లేదని ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పైపులైన్లను మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరారు.

'వైఎస్ఆర్ పేరు తొలగించడం సరికాదు'

ప్రజాశక్తి-దర్శి

కైపు వెంకట కృష్ణారెడ్డి

విశాఖపట్టణం క్రికెట్ స్టేడియం పేరు తొలగించడం పట్ల కోట్లాది మంది తెలుగు ప్రజల హృదయాలు గాయపర్చిందని కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. రాత్రికి రాత్రే డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంగా ఉన్న పేరును ఎసిఎ విడిసిఎ క్రికెట్ స్టేడియంగా మార్చారని అన్నారు. కూటమి ప్రభుత్వ తీరు అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లుందని అన్నారు. ఆనాడు జగన్ చేసిన తప్పే నేడు చంద్రబాబు చేస్తున్నారని అన్నారు. అధికారంలో ఉండగా ఎన్‌టిఆర్ పేరు మార్చి వైసిపి ప్రభుత్వం అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహానేత వైఎస్ఆర్ పేరు చెరిపి ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గతంలో వైజాగ్ ఫిలింనగర్ క్లబ్లోని లాన్కు ఉన్న వైఎస్ఆర్ పేరును తొలగించారని అన్నారు. వైఎస్ఆర్ జిల్లాను తిరిగి వైఎస్ఆర్ కడప జిల్లా పేరుతో సవరించడంలో అభ్యంతరం లేకపోయినా కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్ఆర్ పేరును తీసెయ్యడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్ అంటే ఎందుకింత కక్షని ప్రశ్నించారు. వైఎస్ఆర్ జిల్లాలో తిరిగి కడప పేరు చేర్చినప్పుడు విజయవాడ కేంద్రంగా ఉన్న ఎన్‌టిఆర్ జిల్లాకు ఎన్‌టిఆర్ విజయవాడని లేక పాత కృష్ణ జిల్లాకు ఎన్‌టిఆర్ కృష్ణా జిల్లాగా పేరు ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా దేశంలోనే సంక్షేమ పథకాలకు ఆద్యుడని అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప నేత, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు వంటి ప్రజాకర్షక పథకాల రూపశిల్పి వైఎస్ఆర్ అన్నారు.

శేష వాహనంపై ఊరేగుతున్న వెంకటేశ్వర స్వామి

శేషవాహనంపై వెంకటేశ్వర స్వామి ఉత్సవం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

శ్రీలక్ష్మీ సమేత వెలుగొండ వెంకటేశ్వరస్వామి (మీసాల వెంకన్న) శేష వాహనంపై వెలుగొండ పురవీధుల్లో బుధవారం ఊరేగి ఉన్నారు. వెలుగొండ క్షేత్రమునందు ఉభయ దాతలు ప్రత్యేకంగా అలంకరణ చేశారు. శేష వాహనం ఉభయ దాత అయిన తర్లుపాడు మండలం మంగళకుంట గ్రామకాప్రస్తుడైన మారెళ్ళ దత్తాత్రేయులు కుమారుడు నాగవెంకట దిలీప్‌కుమార్ ఉభయ దాతగా వ్యవహరించారు. బ్రాహ్మణ అన్న సత్రంలో సత్ర అభివృద్ధికి సహకరించిన అయినంపూడి చంద్రశేఖర్, పడకండ్ల చెన్నయ్య భార్య భాగ్యలక్ష్మి, రామాంజనేయులు, తదితరులను సన్మానించి సత్కరించారు. ఉభయ దాతలు మారెళ్ళ నాగవెంకట దిలీప్ కుమార్, మారెళ్ళ నాగేశ్వరరావు, తిరుపతిరావు వ్యవహరించారు. దేవస్థానం ఇఓ, ఆలయ చైర్మన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మద్దతు ధరకే కందుల కొనుగోళ్లు

ప్రజాశక్తి-సిఎస్.పురం

కందులు మద్దతు ధర క్వింటకి రూ.7550గా ప్రభుత్వం ప్రకటించినట్లు ఎఒ బి సంపత్‌కుమార్ తెలిపారు. రైతులెవరు మద్దతు ధర కంటే తక్కువ అమ్ముకోవద్దని తెలిపారు. మండలంలోని పెదగోగులపల్లి, కె అగ్రహారం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగు చేసిన కంది పంట కోతలను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందరు కంది పంట కోత, నూర్పిడి దశలో ఉందని అన్నారు. రైతులు దళారులకు తక్కువకు అమ్ముకోవద్దని తెలిపారు. పెద్దగోగులపల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో కందులు కొనుగోలు సెంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఏపీ మార్క్ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కందులు మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పని సరిగా పంట నమోదైన ఉండాలని అన్నారు. పంట నమోదైన రైతులు రైతు సేవా కేంద్రంలో మద్దతు ధరకు అమ్ముకొనుటకు సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రబి సీజన్లో పంట నమోదు చేసుకున్న రైతులు అందరూ

రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో సంపత్ కుమార్

తప్పనిసరిగా వివరాలన్నీ ఒకసారి వెరిఫై చేసుకొని వేలిముద్ర వేసి ధ్రువీకరించాలని అన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. వ్యక్తిగత వ్యవసాయ పని ముట్లు 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల పనిముట్లకు సబ్సిడీపైన సీలింగ్ విధించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి శ్రీనివాసులు, గ్రామ ఉద్యానవన సహాయకుడు ఎ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బంగారు బాల్యంపై చర్చిస్తున్న అధికారులు

బంగారు బాల్యంపై సమీక్ష

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

బంగారు బాల్యంపై మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బ్రహ్మయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. బాలల అక్రమ రవాణా, విద్యార్థుల డ్రాప్ అవుట్స్ గుర్తించి చర్చించారు. బడి మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై పాఠశాల స్థాయి నుండే అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన, 0 నుండి 6 సంవత్సరాల్లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై సమావేశంలో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ అధికారులు చర్చించారు. గ్రామస్థాయి నుండి అవగాహన కల్పించడం ద్వారా బాలికలను అభివృద్ధి చేయవచ్చని సూచించారు. బాలికా సంరక్షణ చట్టాలు, బాలల హక్కులు వివరించాలని చెప్పారు. డ్రాపౌట్స్ నివారించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఒ ఎల్ బ్రహ్మయ్య, డాక్టర్ ఎస్ మురళి, ఎపిఎం లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవ కృపావరం, తహశీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం పాల్గొన్నారు.

విధి నిర్వణలో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఉపాధి హామీ సిబ్బంది తమ విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే అట్టివారిపై చర్యలు తప్పవని ఉపాధి పథకం ఎపిఒ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయించకుండా ఎప్పటికప్పుడు పనులు కల్పించాలని అన్నారు. గ్రామాల్లో కూలీల హాజరు శాతాన్ని పెంచాలని కూలీలకు సూచించారు. పని

మాట్లాడుతున్న ఎపిఒ శ్రీనివాసనాయక్

ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఇసి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై యంత్ర పరికరాలు : ఏఓ

ప్రజాశక్తి -పర్చూరు

రైతులకు రాయితీ యాత్ర పరికరాలు అందజేస్తున్నట్లు ఎఒ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చింతకుంటపాలెం, పెద్దివారిపాలెం గ్రామంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులు సూచనలు సలహాలు చేశారు. అనంతరం ఎఒ మాట్లా డుతూ రైతులు తొలకరి వర్షాలు పడిన వెంటనే పచ్చి రొట్ట పైర్లు జనుము ,జీలుగు, పిల్లిపెసర సాగు చేసుకోవాలన్నారు. జనుము ,జీలుగు, పిల్లిపెసర విత్తనాలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సబ్సిడీపై సరఫరా చేయనున్నటుల తెలిపారు. రైతులు తప్పనిసరిగా ప్రతి మూడేళ్లకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా యంత్ర పరికరాలను 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్ర్యమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది మధు మోహన్ ,నవీన్, రైతులు పాల్గొన్నారు.

పర్చూరులో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

అద్దంకి : రైతులకు రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు ఎఒ కొర్రపాటి వెంకటకష్ణ తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాయపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులకు రాయితీపై 9 చెక్కల గొర్రులు,తైవాన్ స్ప్రేయర్లు,బ్యాటరీ స్ప్రేయర్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజ్సేఉ్తన్నట్లు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఖాజాబి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు : పంటలకు ఎరువులు అధికంగా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఎఒ సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నూజెండ్లపల్లి, చందలూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగులు సాధించవచ్చని తెలిపారు. ప్రతి రైతు భూసారాన్ని పెంచే విధంగా సేంద్రీయ ఎరువులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చందలూరు, నూజెండ్లపల్లి గ్రామాల రైతులు, వ్యవసాయ సహాయకురాలు లక్ష్మీ ప్రియా తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు : ఆధునిక సాంకేతిక పద్ధతులు ద్వారా వ్యవసాయం చేసిన రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఎఒ కె. సుధీర్ బాబు తెలిపారు. మండల పరిధిలోని అదిపూడి, ఎర్రంవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ భూసారాన్ని పెంచేందుకు ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రములో నాగమల్లేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు శాంతి, రైతులు పాల్గొన్నారు.

రక్తం అందజేస్తున్న దాతలు

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణానికి చెందిన కొత్తమాసు లక్ష్మీ కోటేశ్వరమ్మ రక్త హీనతతో బాధపడుతోంది. వైద్యశాలకు వెళ్లగా అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యులు తెలిపారు. దీతో కోటేశ్వరమ్మ బంధువులు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారిని సంప్రదించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు బలిజపాలెం సచివాలయ ఉద్యోగి చిన్ని శ్రీనివాసరావును ప్రోత్సహించి రక్త దానం చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిఎంకు వినతి

ప్రజాశక్తి -రేపల్లె

ప్రయాణికుల సౌకర్యార్థం రేపల్లె డిపో నుంచి పెనుమూడి పులిగడ్డ వారధి మీదుగా చల్లపల్లికి మినీ బస్సుసర్వీసు ఏర్పాటు చేయాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ కోరారు. ఈమేరకు రేపల్లె ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎస్.సునీల్ కుమార్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ పెనుమూడి, పులిగడ్డ బ్రిడ్జి నిర్మాణం జరిగిన తరువాత కొద్ది సంవత్సరాలపాటు రేపల్లె-చల్లపల్లి మిని బస్సు సర్వీసు నడిపినట్లు తెలిపారు. ఈ సర్వీస్ చల్లపల్లి ప్రాంతాల ప్రయాణికులకు, మోపిదేవి వెళ్ళే భక్తులకు ఎంతోగానో ఉపయోగపడినట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఈ సర్వీసు నిలిపి వేయడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, రేపల్లె ప్రాంతంలోని భక్తులు, ప్రయాణికులు పుణ్యక్షేత్రమైన మోపిదేవి వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రయాణికుల ఇబ్బందులను దష్టిలో పెట్టుకుని బస్ సర్వీసులు పున:ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట మోహన్‌రావు, నల్లూరు సాయి కష్ణమాచార్యులు, గంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి లలితకుమారి

సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండల పరిధిలోని పెదపులివర్రు మరియు ఓలేరు గ్రామపంచాయతీలలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎంపిపి డివి.లలిత కుమారి బుధవారం శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క గ్రామంలో రూ.5లక్షల వ్యయంతో మొత్తం రూ.10 లక్షల మండల పరిషత్ నిధులతో ఈ రోడ్లు నిర్మాస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అవసరాన్ని బట్టి ప్రతి గ్రామంలో రోడ్లు, తాగునీటి సరఫరా, సిసి డ్రైన్ల నిర్మాణానికి మండల పరిషత్ నుంచి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. పెదపులివర్రు మరియు ఓలేరు ఎంపీటీసీల అభ్యర్థన మేరకు రూ.10లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి టి. ఉదయభాస్కరి, ఎంపిటిసి నీలా సాంబమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - చీరాల

సిఎం సహాయనిధి పేదలకు వరం లాటిందని టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దలూరు మహేందర్‌నాథ్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి చెక్కులను బాధితులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న మద్దలూరు మహేందర్‌నాథ్

వేమూరు : అమత్లూరు మండలం , ప్యాపర్రు గ్రామానికి చెందిన గోగినేని నగరాజ కుమారి కేన్సర్ వ్యాధితో బాధపడుతు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందింది. చికిత్స కోసం అయిన బిల్‌ను వేమూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబురిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎం కార్యాలయానికి పంపారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2,01,020 మంజూరయ్యాయి. బాధితురాలికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా రూ. రూ. 2,01,020 చెక్కును అందజేశారు.

వైద్యశాలలో ఎంపిపి తనిఖీ

ప్రజాశక్తి- భట్టిప్రోలు : భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిపి, వైద్యశాల అభివృద్ధి సొసైటీ కమిటీ చైర్మన్ దావూరి వెంకట లలిత కుమారి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. గతంలో చేపట్టిన పనుల వివరాలు, బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు మరియు బిల్లుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వం హయాంలో ఆసుపత్రుల అభివృద్ధికి నాడు-నేడు పథకం ద్వారా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కూడా ఆలోచించి ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి తగిన నిధులు ఇవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది హాజరు, పనితీరు గురించి ఆరా తీశారు. ఈకార్యక్రమంలో ఎంపిపిడి డివి.లలిత కుమారి, ఎంపిడిఒ ఎస్.వెంకటరమణ, జడ్‌పిటిసి టి. ఉదయభాస్కరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

చీరాల ప్రాంత వాసులకు వైద్యరంగంలో విశేష సేవలు అందిస్తూ మరో వైపు సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు ఐకాన్ హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ కొండలరావు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అమ్మ ఐమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అమతపాణి తెలిపారు. స్థానిక ఐకాన్ హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని డాక్టర్ వరికూటి అమతపాణి, డాక్టర్ కొండలరావు, డాక్టర్ అయ్యప్ప బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అమృతపాణి మాట్లాడుతూ వేసవి ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఈ తరుణంలో ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు వారి అవసరాలను గుర్తించి ఏర్పాటు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న డాక్టర్ కొండలరావు

డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ వేసవిని దష్టిలో ఉంచుకొని సామాన్య ప్రజలకు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ నాగరాజు, మార్కెటింగ్ మేనేజరు గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జాన్ బాబు

ప్రజాశక్తి-పర్చూరు : పర్చూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైటనుల ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది కట్టా సాల్మన్ బుధవారం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి. జాన్ బాబు, ప్రధాన కార్యదర్శిగా షేక్ రుక్సానా, జాయింట్ సెక్రెటరీగా కాసా అశోక్ కుమార్, కోశాధికారిగా కరి ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యవర్గ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- అద్దంకి : విద్యుత్ వినియోగదారులు అధిక లోడ్‌ను క్రమ బద్ధీకరించు కొనేందుకు ఎపిఇఆర్‌సి 50 శాతం రాయితీ కల్పించింది. అద్దంకి డివిజన్ పరిధిలోని 89,536 గృహ విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ అధికంగా వినియోగించు కుంటున్న వారు అధిక లోడును క్రమబద్ధీకరించుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు. ప్రస్తుతమున్న టారిఫ్ ఆర్డరు ప్రకారం కిలోవాట్ లోడ్‌కు రూ.2,350 చెలిచెల్లించాల్సిఉందన్నారు. రాయితీ పోనూ ఒక కిలోవాట్‌కు రూ. 1,250 చెల్లించాలన్నారు. 5 కిలోవాట్ లకు లోబడి ఉన్న లోడ్‌కు అద్దంకి విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలోని కౌంటర్ నందు చెల్లించి క్రమబద్ధీకరించు కోవచ్చునని తెలిపారు. 5 కిలోవాట్లకు పైబడిన లోడ్ ఉన్న వారు మీ సేవ కేంద్రాల్లో నగదు చెల్లించి క్రమ బద్ధీకరించుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశం జూన్ 31 వరకూ ఉన్నట్లుతెలిపారు.

ఢిల్లీ ధర్నాలో అద్దంకి ఎల్‌ఐసి ఏజెంట్లు

ప్రజాశక్తి-అద్దంకి : ఎల్‌ఐసి ఏజెంట్స్ సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఆందోళన చేపట్టారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలోని రామలీల మైదానంలో దాదాపు 20,000 మంది ఏజెంట్లతో ధర్నా నిర్వహించినట్లు అద్దంకి ఎల్‌ఐసి బ్రాంచి సెంట్రల్ సెక్రటరీ మెంబర్ చండూరు నరసింహారావు తెలిపారు. బ్రాంచి ప్రెసిడెంట్ వల్లెం నాగేశ్వరరావు, పురుషోత్తం ,కోటేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పాలసీదారులకు బోనస్ పెంచాలన్నారు. 50 సంవత్సరాల పైబడిన వారికి కూడా ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిన్న పాలసీదారుల కోసం లక్ష రూపాయల పాలసీ కూడా ఇవ్వాలని కోరారు . ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు . ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ 85 సంవత్సరాల వరకూ ఇవ్వాలన్నారు.క్లాబ్యాక్ సెక్షన్ ఎత్తివేయాలన్నారు. ఆర్డినరీ ఏజెంట్లకు కూడా మెడిక్లెయిమ్ ఇవ్వాలని కోరారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

రైతులకు అధిక రుణ సౌకర్యం కల్పించాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు.

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి

కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకటమురళి ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 1.89 లక్షల మంది కౌలురైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాలు 44.40 శాతం మంజూరు అయ్యాయని, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ వెంకటమురళి

పేద కుటుంబానికి కలెక్టర్ చేయూత

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం, పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్‌కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజావిజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై చలించిపోయిన జిల్లా కలెక్టర్ ఇద్దరు అధికారులను ఈ విషయమై విచారణకు ఆదేశించారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండటం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియడంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్‌కుమార్‌కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి.. ఆ కుటుంబానికి అండ చూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్‌కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం కలెక్టర్ జె.వెంకటమురళికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా పాల్గొన్నారు.

నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- పేదలందరికీ 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి
- సత్వరం టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి
- ప్రజా సమస్యల పరిష్కారానికి 26న ధర్నాకు ప్రజలు తరలిరావాలి
- సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరంలో తాగునీటి సమస్యలు పరిష్కరించి ప్రజల దాహార్తి తీర్చాలని, పేదలందరికీ రెండేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకందించాలని, నగరంలో మౌలిక వసతులు మెరుగుపరచాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము చేపట్టబోయే ఆందోళనకు గురువారం నాడు ఉదయం 10 గంటలకు పేదలంతా కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలిరావాలని నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. బుధవారం నాడు సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు ఈ నెల 8 నుంచి 17 వరకు సిపిఎం ప్రజా చైతన్య

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు

యాత్రలో నగరంలో ప్రజలు లేవనెత్తిన సమస్యలను మీడియాకు వివరించారు. తాము పది రోజులపాటు నగర పరిధిలోని 35 డివిజన్లలో ప్రజా సమస్యలపై ప్రజలతో చర్చించామన్నారు. నగరంలో 35 డివిజన్ల పరిధిలోని ప్రజలు త్రాగునీరు, డ్రైనేజ్, ఇంధ్ల స్థలాలు, పారిశుధ్యం వంటి సమస్యలతో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలో 50 శాతం మందికి తాగునీటి సరఫరా చేసే ఫిల్టర్ బెడ్ శిథిలావస్థలో ఉందని, దాని స్థానంలో నూతన ఫిల్టర్‌బెడ్ నిర్మించాలని. తాగునీటి క్లోరినేషన్ ప్రక్రియ సరిగా లేనందున దుర్వాసన వస్తున్నాయని సరైన పద్ధతుల్లో క్లోరినేషన్ చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పగటి పూటే తాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు. కొప్పోలు మంచినీటి చెరువును అభివృద్ధి పరచాలని, బత్తుల వారి కుంటను సాగర్ నీటితో నింపి అభివృద్ధి చేయాలని, పాలకవర్గ నిర్లక్ష్యంతో, ఆక్రమణలకు గురై, డంప్ యార్డ్‌గా మారిన ఊరచెరువును అభివృద్ధి పరిచి సమ్మర్ స్టోరేజ్‌గా మార్చాలని, తద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచుకునేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. 25 ఏళ్లుగా ఒంగోలు నగరంలో నివసిస్తున్న 20,840 మంది పేదలకు సెంటు చొప్పున మల్లేశ్వరపురంలో ఇళ్లపట్టాల పేరుతో పత్రాలు పంపిణీ చేసి గత ప్రభుత్వం మోసగించిందని విమర్శించారు. తెలుగుదేశం ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. చింతల, కొప్పోలులో పూర్తయిన టిడ్కో ఇళ్లకు మౌలిక వసతులు, భద్రత కల్పించి లబ్ధిదారులకు అందించాలని, మిగిలిన ఇళ్లు సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నగర పరిధిలో వివిధ కాలనీలలో ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. డీకే పట్టాలు పొంది ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి పన్ను వేయాలని నాయకులు డిమాండ్ చేశారు. పోతురాజు కాలువ పరివాహక ప్రాంతంలోని కాలనీలలో మురుగు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సత్వరం కాలవను అభివృద్ధిపరచాలని డిమాండ్ చేశారు. నగర ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ వద్ద ఈ నెల 26న ఉదయం నిర్వహించే ధర్నాకు వినతిపత్రాలు తీసుకొని తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా 'ఆంధ్రకేసరి' విశ్వవిద్యాలయం

- మూడేళ్లుగా పీజీ కేంద్రంలోనే కార్యకలాపాలు..
- యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయని పాలకవర్గాలు
- వచ్చే ఏడాదికైనా పూర్తయ్యేనా.?

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

వెనుకబడిన ప్రకాశం జిల్లా విద్యార్థుల ఉన్నత చదువులకు నెలకొల్పిన' ఆంధ్రకేశ్వరి విశ్వవిద్యాలయం 'అలంకార ప్రాయంగా మిగిలింది. 'ఒంగుటూరి ప్రకాశం' పేరున జిల్లాలో ఏర్పాటు అయిన ఈ విశ్వవిద్యాలయం పాలకులకు మరో ఎన్నికల ప్రచారాస్త్రంగా ఉపకరిస్తుంది. పేరుకు యూనివర్సిటీగా ప్రకటించినా యూనివర్సిటీ స్థాయి స్ట్రక్చర్ ఏర్పడకపోవడం, వసతులు కల్పించకపోవడం వంటి కారణాల రీత్యా 'నాగార్జున యూనివర్సిటీ పీజీ కేంద్రం' ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంగా కొనసాగుతోంది.

పేరుకే విశ్వవిద్యాలయం...

2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు యూనివర్సిటీ ఏర్పరచాలనే సంకల్పంతో ఈ యూనివర్సిటీకి అంకురార్పణ ఏర్పడింది. దీనికి సంబంధించి పేర్నమెట్టల్లో 129.80 ఎకరాలు సేకరించి శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం యోచించింది. అప్పటివరకు ఏఎన్‌యు పీజీ కేంద్రంలో యూనివర్సిటీ కార్యకలాపాలు నిర్వహించాలని సూచించింది. దీంతోపాటు ఏఎన్యూ పరిధిలోని 229 వివిధ కళాశాలను ఏకేయుకు అనుసంధానం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతోపాటు ఏకేయుకు రూ.10 కోట్ల గ్రాంట్‌ను ఏఎన్యూ కేటాయించి, రూ 3.5 కోట్లు విడుదల చేసింది. అయితే ప్రభుత్వం యూనివర్సిటీ రూపకల్పనకు అవసరమైన కార్పస్ ఫండ్ లేదా క్యాపిటల్ బడ్జెట్ ఈ మూడేళ్ల కాలంలో కేటాయించకపోవడం గమనార్హం. అప్పటినుంచి పీజీ కేంద్రంకు సంబంధించిన 16 తరగతి గదుల భవనం, కార్యాలయాల్లో యూనివర్సిటీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

12 డిపార్ట్‌మెంట్లు మంజూరు..

యూనివర్సిటీ కాలేజ్ కి 2023 - 24 విద్యా సంవత్సరం నుంచి 12 డిపార్ట్మెంట్లలో అడ్మిషన్లకు

యూనివర్సిటీ ముఖద్వారం

అనుమతి లభించింది. బీపీఈడి (యూజీ) కోర్సులో 100, 9 పీజీ కోర్సులలో 375, మూడు సెల్ఫ్ సపోర్టింగ్ పీజీ కోర్సుల్లో 120 సీట్లు అనుమతించింది. ఈ ఏడాది పిజీలో ఇంగ్లీష్,ఎకనామిక్స్ లో అడ్మిషన్ లేని కారణంగా ఆ కోర్సులు రద్దు అయ్యాయి. ఫీజు రీయింబర్సెంట్ సౌకర్యం లేని కారణంగా సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులకు సంబంధించి 120 సీట్లకు కేవలం 49 భర్తీ అయ్యాయి. ఎంపీఈ డీలో నూరు శాతం 40 సీట్లు భర్తీ కాగా ఎంబీఏలో ఆశించిన స్థాయిలో 43 సీట్లు భర్తీ అయ్యాయి. మిగిలిన పీజీ సీట్లలో ఒక్కో కోర్సులో పది లోపే అడ్మిషన్లు అయ్యాయి. కాగా ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ లో కేవలం ఒక్క అడ్మిషన్ మాత్రమే పొందటం గమనార్హం. యూజీ కోర్సులో కేవలం 17 మాత్రమే భర్తీ అయ్యాయి.

నిర్లక్ష్యపు నీడలు..కారణాలు

మూడేళ్ల క్రితం నెలకొల్పిన యూనివర్సిటీలో యూజీసీ నిబంధనల ప్రకారం డిపార్ట్మెంట్ కు ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మరో నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు మొత్తం ఏడుగురు చొప్పున 84 మంది టీచింగ్ సిబ్బంది అవసరం కాగా. ప్రస్తుతం ఏఎన్యూ నుంచి ఇద్దరు ప్రొఫెసర్లు, ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిప్యూటేషన్ పై కొనసాగుతున్నారు. వీరి జీతభత్యాలు ఏ ఎన్ యు భరించటం విశేషం. కాగా ఇక్కడ పనిచేస్తున్న వైస్ ఛాన్సలర్,రిజిస్ట్రార్ ఫైనాన్స్ ఆఫీసర్ సైతం డిప్యూటేషన్ పై కొనసాగటం గమనార్హం. కేవలం వీరి జీతభత్యాలుకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రూ1 కోటి బడ్జెట్లో కేటాయిస్తుంది. ఇదిలా ఉండగా బోధన అవసరాలకు సంబంధించి స్థానికంగా ఓ 15 మందిని 60 గంటలకు రూ. 45000 చెల్లించే ఒప్పందంతో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించారు. వీరితోపాటు మరో 40 మందిని రోజువారి వేతనం చెల్లించే పద్ధతిలో నాన్ టీచింగ్ సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికపై నియమించారు. గెస్ట్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ జీతభత్యాలు మాత్రమే యూనివర్సిటీ భరిస్తుంది.

వసతులు మృగ్యం..

యూనివర్సిటీ అంటేనే హాస్టల్ తో కూడిన విద్యారంగవ్యవస్థ. ఒకసారి యూనివర్సిటీలో ప్రవేశిస్తే ఉద్యోగం పొంది గానీ, రీసెర్చ్ స్కాలర్ గా గాని బయటకు వెళ్లే లక్ష్యసాధనగా యూనివర్సిటీలు వేదికలు అయ్యాయి. క్లాసులు ప్రారంభమై రెండేళ్లు అవుతున్నా, యూనివర్సిటీ స్థాయిహంగులు,హాస్టల్ వసతులు ఏర్పడలేదు. ఇలా ఉండగా 2023 నవంబర్ 13 జరిగిన ఈసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ అభివృద్ధికి రూ 25 కోట్లు రెండు హాస్టల్ భవనాలకు రూ ఏడు కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అప్పటి ఈసీ అంజిరెడ్డి సభ్యులు డివి రెడ్డి,కెవిఎన్ రాజు ప్రకటించారు. పాలకవర్గం ప్రకటించిన మేరకు ఆచరణలో ఒక పైసా విడుదలకాని పరిస్థితి.

అరకొర నిధులు..

ఇప్పటివరకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, పాలకవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ సహకారంతో డిస్ట్రిక్ మినరల్ ఫండ్ నుంచి రోడ్డు ప్రహరీ వంటి సదుపాయాలు కల్పించారు. ఇటీవల మరోసారి విసి తో పాటు పాలకవర్గం కలెక్టర్ జోక్యంతో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి రూ.4.36 కోట్ల మంజూరు చేయించారు. ఈ హాస్టల్ భవనానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. కాగా యూనివర్సిటీ ఖాతాలో ఉన్న కొద్దిపాటి నిధులతో బాలుర హాస్టల్, తరగతి గదులు నిర్మించాలని పాలకవర్గం యోచిస్తుంది. అయితే ప్రస్తుతం యూనివర్సిటీ అరకొర నిధులతో యూనివర్సిటీ హంగులు ఏర్పడటం సాధ్యమయ్యే పని కాదు. యూనివర్సిటీ కాలేజీ భవనం, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, పరీక్షల విభాగం, లైబ్రరీ, మ్యూజియం, ఆడిటోరియం, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్,స్పోర్ట్స్ వంటి హంగులు ఏర్పడడానికి కనీసంగా రూ 400 కోట్ల అవసరమవుతాయి. కాగా అరకొర నిధులతో యూనివర్సిటీ ఈసీ తలపెట్టే ప్రయత్నం ఏ మేరకు ఫలప్రదం అవుతుందో వేచి చూద్దాం. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తి చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.